క్లుప్తంగా

చిన్నారులకు పండ్లు పంపిణీ



పండ్లతో చిన్నారులు

వజ్రపుకొత్తూరు రూరల్: మైటీ స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవం సందర్భంగా సంస్థ ప్రతినిధులు పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా చినవంక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు సోమవారం మధ్యాహ్న భోజన సమయంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మారావు, సంస్థ అధ్యక్షుడు కె.రాకేష్, ఉపాధ్యక్షులు రాంజీ, సతీష్, మౌళి, మోహిత్ ఉన్నారు.

గ్రంథాలయానికి సీలింగ్ ఫ్యాన్లు వితరణ



ఫ్యాన్లు అందిస్తున్న గ్రీన్‌ఆర్మీ సభ్యులు

కాశీబుగ్గ: పలాస శాఖా గ్రంథాలయానికి గ్రీన్ ఆర్మీ సభ్యులు సీలింగ్ ఫ్యాన్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా గ్రీన్‌ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ మాట్లాడుతూ.. గ్రంథాలయాల్లో ఉన్న పోటీ పరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ పర్యవేక్షకుడు రాంబాబు, ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, మున్సిపల్ శానిటరీ సెక్రటరీ ఉదయశంకర్ పాత్రో, బీసీ వెల్ఫేర్ అధికారి ఎస్.ఉపేంద్ర, మోటార్ వెహికల్ సహాయకులు దాసరి వైకుంఠరావు, కల్యాణ్ ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

కవిటి: వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రానున్న మూడు రోజులు ప్రజలంతా ఎండతీవ్రతనుంచి కచ్చితమైన రక్షణచర్యలు చేపట్టాలని కవిటి తహసీల్దార్ ఎం.లక్ష్మి, ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. కవిటి బస్టాండ్ ఆవరణలో చలివేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. కవిటి పంచాయతీతో పాటు శిలగాం, బొరివంక తదితర పంచాయితీల్లో ప్రయాణికులు, బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాల్ని ఏర్పాటు చేసినట్టు ఆయా పంచాయితీల కార్యదర్శులు జీవీరభద్రస్వామి, నిమ్మన గుణవతి, ఎస్.మన్మథ తెలిపారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల వీఆర్వోలు నారాయణ, దివాకర్ ఉన్నారు.

నింభాషిణి అమ్మవారికి ప్రత్యేక పూజలు



పూజలందుకుంటున్న అమ్మవారు

సోంపేట: సోంపేట పట్టణ దేవతగా కొలువై ఉన్న నింబాషిణి అమ్మవారి వార్షికోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అమ్మవారిని వేదపండితులు ప్రత్యేకంగా అలంకరించారు. మూడు రోజులు ప్రత్యేక పూజలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సర్వేశ్వరరావు



సోంపేట: సోంపేట కోర్టుల సముదాయం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మడ్డు సర్వేశ్వరరావు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు. కార్యదర్శిగా ఎస్.విశ్వనాథంనాయుడు, జాయింట్ కార్యదర్శిగా డి.జగన్నాయకులు, కోశాధికారిగా డి.ధర్మారావును సభ్యులు ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి బార్ అసోషియేషన్ న్యాయవాదులు వి.సి.పట్నాయక్, శైలేంద్ర, జి.గున్నయ్య, దుప్పల చలపతిరావు, కె.ఎస్.పి.బాబు, బొడ్డ ధర్మారావు, వజ్జ గోపాలరావు, కుణితి వెంకటేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఇచ్ఛాపురం: వివిధ పన్నులు చెల్లించాలని మున్సిపల్ అధికారుల పేరుతో అగంతకులు ఫోన్ చేసి మోసం చేస్తున్నారని.. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇచ్ఛాపురం మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ కోరారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఇళ్లు, ఖాళీ స్థలాలు, నీటి, షాపుల అద్దెలు వంటి పన్నులు చెల్లించమని తమ పేరుతో ఫోన్ చేస్తే ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఫోన్లపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు.

అభివృద్ధికి పట్టంకట్టండి



సోంపేట కొర్లాంలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ, ఎంపీపీ నిమ్మన దాస్ తదితరులు

- ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

కవిటి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నాయకులు కోరారు. పలాస, ఇచ్ఛాపురం, టెక్కలి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో నాయకులు సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని మున్సిపాలిటీతో పాటు నాలుగు మండలాల్లో జరిగిన కోట్లాది రూపాయల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పాలనకు ఓటర్లంతా పట్టంకట్టాలని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ కోరారు. కుసుంపురం సచివాలయం పరిధిలో మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్‌తో కలిసి కుసుంపురం, జుత్తుపుట్టుగ, కాంబేపుట్టుగ, గుసిరిపుట్టుగ గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేపట్టారు. సీఎం జగన్‌తోనే సంక్షేమం సాధ్యమన్నారు. ప్రజలంతా మంచిమనసుతో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, ఎస్.బాబూరావు, దేవరాజ్ సాహు, సర్పంచ్ ఊర్మిళ బిసాయి, కర్రి పద్మావతి, బత్తిని కృష్ణ రావు, కర్రి బాలయ్య, కర్రి సత్యం, నల్లన శ్రీను ఉన్నారు. కుసుంపురం పంచాయతీలో కూడా పిరియా విజయ ఎన్నికల ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు.

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ మూడో వార్డు పెంటిభద్ర గిరిజన గ్రామంలో నాయకులు ప్రచారం చేపట్టారు. పలాస నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ సీదిరి అప్పలరాజు, శ్రీకాకుళం ఎంపీగా అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాడ తిలక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ప్రచారంలో సీహెచ్‌సీ చైర్మన్ డబ్బీరు భవానీశంకర్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు బెల్లాల శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, యువజన విభాగ నాయకులు డొక్కరి దిలిప్‌కుమార్ ఉన్నారు.

సోంపేట: కొర్లాం పంచాయతీ హుకుంపేట, బ్రాహ్మణ కొర్లాం, నూకలూరు గ్రామాల్లో పిరియా విజయ ఇంటింట ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ప్రచారంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, మండల కమిటీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, పార్టీ నాయకులు టి.మోహన్, టి.గణపతి, బంగారు పాపారావు, గుడియా కృష్ణ, ఎ.తిరుమలరావు, ప్రఫుల్లా కుమార్, కోప రమేష్ ఉన్నారు.

ఇచ్ఛాపురం: అభివృద్ధిని కోరేవారంతా వైఎస్సార్ సీపీ అభ్యర్థులకే ఓటు వేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి కోరారు. పురపాలక సంఘం పరిధి 11 వార్డు కస్పావీధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వార్డు కౌన్సిలర్లు, పార్టీ నేతలు ఇంటింటికీ వెళ్లి అభివృద్ధిని వివరించి ఓట్లను అభ్యర్థించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్, ప్రచార విభాగ కమిటీ జిల్లా అధ్యక్షుడు ఆదిరెడ్డి, చాత్తాద శ్రీవైష్ణవ కార్పొరేషన్ డైరెక్టర్ రాంజీ, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన డిల్లీ, వార్డు కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ్‌కుమార్, మధుమూర్తి, తేజేశ్వరరావు, నాయకులు పిలక సంతు, పరపటి కోటిరెడ్డి, రెయ్యి నారాయణ, మహ్మద్ షఫీ, నీలాపు డిల్లి, పిలక విజయ్‌భాస్కర్, కాళ్ల సత్యం, గాంధీ, కిరణ్‌బెహర, రామ్మూర్తి, పీతాంబర్, ఈశ్వర్‌రెడ్డి, చాట్ల తిరుపతి, కరుణాకర్ చౌదరి ఉన్నారు.

పలాస: బ్రాహ్మణతర్లా గ్రామంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ప్రచారం చేపట్టారు. ఎమ్మెల్యేగా సీదిరి అప్పలరాజు, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు, నాయకులు ఉంగ సాయిక్రిష్ణ, చింతాడ మాధవరావు, దంతం వైకుంఠరావు, బాడాన పుష్ప, తుంగాన రవణమ్మ, దుర్యోధనరావు, మోహనరావు పాల్గొన్నారు.



మందస: పేరాడ తిలక్‌ను అభినందిస్తున్న పార్టీ నాయకుడు తిరుపతిరెడ్డి



పలాస: బ్రాహ్మణతర్లాలో ఇంటింట ప్రచారంలో నాయకులు



గుణుపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



ఎన్నికల ప్రచారం చేస్తున్న జాగృతి

తల్లి కోసం తనయ ప్రచారం..

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పిరియా విజయ పోటీ చేస్తున్నారు. దీంతో ఆమె తరఫున కుమార్తె జాగృతి సోమవారం ఎన్నికల ప్రచారం చేసి ఓట్లను అభ్యర్థించారు. జాగృతి బెంగళూరులో గోల్డ్‌మెన్ సాక్స్‌లో సీనియర్ ఎనలిస్ట్‌గా పని చేస్తున్నారు.



ఇచ్ఛాపురం: కస్పావీధిలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి తదితరులు



ఇచ్ఛాపురం రూరల్: బొడ్డబడలో ప్రచారం చేస్తున్న నాయకులు

ఇచ్ఛాపురం రూరల్: బొడ్డబడ పంచాయతీలో ఎంపీపీ బోర పుష్ప, నాయకులు ఎన్నికల ప్రచారం చేసి ఎమ్మెల్యేగా పిరియా విజయ, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, రంగాల జానీ, ఆశి కృష్ణారెడ్డి, గానాల చిరంజీవి, మధు, బతకల పాపయ్య, ఇసురు తులసీరాం, గండు మహాపాత్రో, ఉదయ్ బెహరాలు పాల్గొన్నారు.

మందస: శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి చెందిందని ఆ పార్టీ శ్రీకాకుళం ఎంపీ అభ్యర్థి పేరాడ తిలక్ అన్నారు. మేజరు పంచాయతీ మందసలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీగా రామ్మోహన్‌నాయుడు జిల్లాకు ఏమి చేయలేకపోయారన్నారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో శ్రీకాకుళం జిల్లాకు అన్యాయం జరిగిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాకే జిల్లా అభివృద్ధి జరుగుతోందన్నారు. ఏకంగా పోర్టులే కడుతున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా సీదిరి అప్పలరాజు, ఎంపీగా తనను గెలిపించాలని కోరారు. ఎంపీపీ డొక్కరి దానయ్య, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, సీనియర్ నాయకుడు గిన్ని తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ కంచి బెహరా, పట్టణ అధ్యక్షుడు సిందిరి జగన్, మట్ట ఆనందరావు, దువ్వు జగదీష్, యర్నాగుల శ్రీనివాసరావు, మద్దిల రామారావు, గున్న రమణ, సాహుకారి మోహనరావు, కొండల ఢిల్లేశ్వరరావు, నాగేశ్వర బృందావన్ ఉన్నారు.



కవిటి: కుసుంపురంలో ప్రచారం చేస్తున్న పిరియా విజయ

వజ్రపుకొత్తూరు రూరల్: ప్రజల మేలును ఆకాంక్షించే నాయకులకు మారో మారు పట్టం కడుదాం అని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. గుణుపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించి పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు. సర్పంచ్ తిర్రి కామేశ్వరి, విప్ తిర్రి గుణ, క్లస్టర్ ఇన్‌చార్జిలు, బూత్ కన్వీనర్లు, పార్టీ నాయకులు జోగి అప్పారావు, తిర్రి లక్ష్మినారాయణ,కర్రి తిరుపతి,తిర్రి రాజారావు, కాంతారావు, మాధవరావు ఉన్నారు.

ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ



కవిటి: చిన్నబల్లిపుట్టుగలో ర్యాలీ చేస్తున్న మహిళలు

మందస: ఓటు హక్కు వినియోగంపై మందసలో సోమవారం శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఐటీడీఏ (సీతంపేట) గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ అన్నన్నదొర ఆధ్వర్యంలో ఓటు ప్రాధాన్యతను వివరించారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంలాంటిందని, ఓటరు తప్పక ఓటు వేయాలని సూచించారు. కంచిలి మండలంలోని నువాగడ, సోంపేట మండలంలోని మాలగోవిందపురం, మందస మండలంలోని చిన్నకోస్టా, చీపి, కిల్లోయి, బుడంబో, లొత్తూరులలో కూడా అవగాహన ర్యాలీ, కార్యక్రమాలు నిర్వహించినట్టు డీడీ అన్నన్నదొర చెప్పారు. కార్యక్రమంలో ఏటీడబ్ల్యూవో మేడిద శ్రీనివాసరావు, ఏఎంఓ రాములమ్మ, ఆశ్రమ పాఠశాలల హెచ్‌ఎం, హెచ్‌డబ్ల్యూవోలు, సిబ్బంది సవర రామారావు, కూర్మయ్య, కుమారస్వామి, బృందావనం, మోహనరావు, బేరింగి అప్పారావు, కె.సంతోషకుమార్, కిరణ్‌కుమార్, దొళాయి మురళీకృష్ణ, ధనుంజయ పాల్గొన్నారు.



మందస: ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో ర్యాలీ



టెక్కలి: పెద్దబ్రాహ్మణవీధిలో మానవహారం

కవిటి: ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం కె.గోవిందరావు అన్నారు. కుసుంపురం, బల్లిపుట్టుగ పంచాయతీల్లో ఈమేరకు స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయా గ్రామాల్లో చైతన్య ర్యాలీలు నిర్వహించారు.

టెక్కలి: ఓటు వినియోగం సామాజిక హక్కు అనే నినాదంతో గ్రామైక్య సంఘాల మహిళలు టెక్కలి పట్టణంలో అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక పెద్దబ్రాహ్మణవీధిలో స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఏపీఎం నారాయణరావు, సిబ్బంది పద్మ, వరదరాజులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యం లొద్దపుట్టిలో 'నీ ఓటు–నీ భవిష్యత్తు' కార్యక్రమంలో భాగంగా మహిళా స్వయం శక్తి సంఘాలతో ఓటుహక్కుపై ర్యాలీ, మానవ హారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సురేష్ పరిమళ్ల, సెర్ప్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రాలు ఏర్పాటుకు సహకరించండి

కాశీబుగ్గ: వేసవిని దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పలాస–కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్రకుమార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు వ్యాపార సంస్థల యజమానులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో చలివేంద్రాలు ఏర్పాటుపై సోమవారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలను దృష్టిలో పెట్టుకుని వ్యాపారస్తులు, స్వచ్ఛంద సేవా సంస్థలు వారి ఎంచుకున్న స్థలాల వద్ద విధిగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పీవో అప్పలరాజు, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు టి.రాజేంద్రరావు, పి.నారాయణ, లయన్స్ క్లబ్ ఆఫ్ క్యాజులాండ్ ప్రతినిధులు మల్ల జయశ్రీ, శ్రీసంతోషి, టి.శ్వేత, లక్కీషాపింగ్‌మాల్ మేనేజర్ దారి నాయుడు, పెట్రోల్ బంక్ యజమానులు కె.వి.రామకృష్ణ, మల్లా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సమీక్షిస్తున్న కమిషనర్ నాగేంద్రకుమార్

రైల్వేట్రాక్ మరమ్మతులతో నిలిచిన రాకపోకలు



రైల్వేట్రాక్ వద్ద మూసివేసిన రోడ్డు

టెక్కలి: పట్టణంలో అంబేడ్కర్ జంక్షన్ నుంచి చెట్లతాండ్ర గ్రామానికి వెళ్లే దారిలో రైల్వే స్టేషన్ వద్ద రెండు రోజులుగా ట్రాక్ మరమ్మతులు చేపడుతుండటంతో ప్రధాన మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. నౌపడ నుంచి గుణుపూర్ రైల్వే లైన్‌లో రైలు వేగం సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ పనులు చేస్తున్నారు. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నవోదయకు పలువురు ఎంపిక



కొన్న గురుచరణ్



కవిటి దర్శినిశ్రీ



పి. చరిష్మా



జి. తనిష్మా



ఎం. జోగారావు



ఎం. మహాన్విత



ఎం. గ్రాంతిక్

వజ్రపుకొత్తూరు: జవహర్ నవోదయ పాఠశాలలో ఆరో తరగతిలో చేరేందుకు మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. పొల్లాడ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న కొన్న గురుచరణ్ అత్యధిక మార్కులు సాధించి వెన్నెలవలస జవహన్ నవోదయ గురుకుల పాఠశాలలకు ఎంపికయ్యాడు. పూండికి చెందిన విశ్వశాంతి కోచింగ్ సెంటర్ విద్యార్థులు కవిటి దర్శినిశ్రీ, పి.చరిష్మా, జి.తనిష్మా, ఎం.జోగారావు, ఎం.మహాన్విత, ఎం.గ్రాంతిక్ కూడా ఎంపికై న వారిలో ఉన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

కంచిలి: కొక్కిలిపుట్టుగ గ్రామ సచివాలయం పరిధి ఆముదాలపుట్టుగ గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నేత, మాజీ వైస్ ఎంపీపీ భూదేవ్ దొలాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. అతని కుటుంబ సభ్యులను ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి సోమవారం పరామర్శించారు. దొలాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శలో మండల జేసీఎస్ కన్వీనర్ కొణపల సురేష్, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, తలతంపర సర్పంచ్ జగబంధు దొలాయి, స్థానిక నేత గంగాధర సాహులు ఉన్నారు.



భూదేవ్ దొలాయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

ఉత్సాహంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలు



బెల్టులు అందుకున్న విద్యార్థులతో నిర్వాహకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: జిల్లాస్థాయి కరాటే బెల్ట్ గ్రేడింగ్ పోటీలు సోమవారం ఉత్సాహభరితంగా సాగాయి. శ్రీకాకుళంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వేదికగా బోధి ధర్మ యుద్ధ కళాక్షేత్రం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లకు జిల్లా నలుమూలలు నుంచి 200 మంది హాజరయ్యారు. ప్రతిభ ఆధారంగా బెల్టులు ప్రదానం చేశారు. 65 మందికి వైట్ బెల్టులు, 80 మందికి ఎల్లో బెల్టులు, 50 మందికి ఆరెంజ్ బెల్టులు, 10 మందికి గ్రీన్ బెల్టులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ముద్దాడ సత్యప్రసాద్, ప్రిన్సిపాల్ తరిని అర్జున్ చక్రవర్తి, యుద్ధకళ క్షేత్రం వ్యవస్థాపకులు రేగిడి దయమయ, విద్యార్థి భవన్ డైరెక్టర్ ఆరంగి గోవిందబాబు, ముఖ్య శిక్షకులు ఎం.వెంకటరావు, నక్క లక్ష్మణ్ నాయుడు, బి.ఈశ్వర్, గౌతమి శివ రాం, యస్వంత్, ఢిల్లీశ్వర్, రమణ, ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డులకు సత్కారం

శ్రీకాకుళం క్రైమ్ : జిల్లా హోంగార్డు యూనిట్‌లో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డులు వి.ఉమామహేశ్వరరావు, జి.రాజులను ఎస్పీ జి.ఆర్.రాధిక పూలమాలలతో సత్కరించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో తక్షణ ఆర్థిక సాయం కింద రూ.5 వేలు చెక్కులను, జ్ఞాపికలను ఎస్పీ అందజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి.ప్రేమ్‌కాజల్, ఏఆర్ డీఎస్పీ ఎల్.శేషాద్రినాయుడు, హోంగార్డు ఆర్ఐ కె.వి.నర్సింగరావు, రమేష్ పాల్గొన్నారు.



ఉమా, రాజులకు జ్ఞాపికలు అందజేసిన ఎస్పీ రాధిక